**19-03-2024** ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఘడియ-ఘడియ తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేయండి, ఆత్మిక సర్జన్ అయిన తండ్రి మీకు నిరోగులుగా అయ్యేందుకు ఒకటే మందును చెప్తున్నారు - పిల్లలూ, నన్ను స్మృతి చేయండి"

ప్రశ్న:- మీతో మీరు ఏ విషయాలను మాట్లాడుకున్నట్లయితే ఎంతో ఆనందము కలుగుతుంది?

జవాబు:- మీతో మీరు మాట్లాడుకోండి - ఈ కనులతో ఏదైతే చూస్తున్నామో అదంతా అంతము కానున్నది, కేవలం మనం మరియు బాబా మాత్రమే ఉంటాము, మధురమైన బాబా మనల్ని స్వర్గానికి యజమానులుగా చేస్తారు, ఇటువంటి విషయాలను మాట్లాడుకోండి. ఏకాంతములోకి వెళ్ళినట్లయితే ఎంతో ఆనందము కలుగుతుంది.

ఓంశాంతి. పరమపిత శివ భగవానువాచ. మధురాతి-మధురమైన పిల్లలకు పురుషోత్తమ సంగమయుగం అడుగడుగులోనూ గుర్తుండాలి. ఇది కూడా పిల్లలైన మీకే తెలుసు, అదీ నంబరువారు పురుషార్థానుసారంగా. ఇది కూడా బుద్ధిలో గుర్తుండాలి - ఇప్పుడు మేము పురుషోత్తమ సంగమయుగంలో పురుషోత్తములుగా అవుతున్నాము, మరియు ఈ రావణుని పంజరమేదైతే ఉందో దాని నుండి బాబా మాకు విముక్తిని కలిగించడానికి వచ్చారు. ఏ విధంగా ఏదైనా పక్షిని పంజరం నుండి బయటకు తీసినట్లయితే అది ఎంతో సంతోషించి ఎగిరిపోయి సుఖాన్ని పొందుతుందో, అలా పిల్లలైన మీకు కూడా తెలుసు - ఇది రావణుని పంజరము, ఇక్కడ అనేక రకాల దుఃఖాలు ఉన్నాయి, ఇప్పుడు బాబా ఈ పంజరం నుండి బయటకు తీయడానికి వచ్చారు. నిజానికి ఇందులో ఉన్నది మనుష్యులే. శాస్త్రాలలో - దేవతలు మరియు అసురుల యుద్ధం జరిగిందని, అందులో దేవతలు విజయాన్ని పొందారని వ్రాసారు. వాస్తవానికి ఇక్కడ యుద్ధం విషయమేదీ లేదు. మీరు ఇప్పుడు అసురుల నుండి దేవతలుగా అవుతున్నారు. అసురీ రావణుడిపై అనగా పంచ వికారాలపై మీరు విజయాన్ని పొందుతారు, అంతేకానీ రావణ సాంప్రదాయంపై కాదు. పంచ వికారాలనే రావణుడు అని అంటారు, అంతేకానీ ఎవరినో తగులబెట్టడం మొదలైన విషయాలేమీ లేవు. పిల్లలైన మీరు ఎంతో సంతోషిస్తారు. ఇప్పుడు మనం ఎటువంటి ప్రపంచంలోకి వెళ్తున్నామంటే, అక్కడ వేడి లేక చలి అనేవి ఉండవు, అక్కడ ఎల్లప్పుడూ వసంత ఋతువే ఉంటుంది. సత్యయుగ స్వర్గపు వసంత ఋతువు ఇప్పుడు వస్తుంది. ఇక్కడున్న వసంత ఋతువైతే కేవలం కొద్ది సమయం కొరకే ఉంటుంది, కానీ ఆ సత్యయుగపు వసంత ఋతువైతే మీ కోసం అర్ధకల్పం వరకూ ఉంటుంది. అక్కడ వేడి మొదలైనవి ఉండవు. వేడి వల్ల కూడా మనుష్యులకు దుఃఖము కలుగుతుంది, మరణిస్తారు. ఈ దుఃఖపు విషయాలన్నింటి నుండి విముక్తులయ్యేందుకు మనకు అవినాశీ సర్జన్ ఎంతో సహజమైన మందును ఇస్తారు. ఆ సర్జన్ వద్దకు వెళ్ళినట్లయితే అనేక రకాల మందులు మొదలైనవి గుర్తుకొస్తాయి, ఇక్కడ ఈ సర్జన్ వద్దనైతే ఎటువంటి మందూ లేదు. కేవలం వారిని స్మృతి చేయడం ద్వారా అన్ని రోగాలు తొలగిపోతాయి, అంతేకాక మందులు మొదలైనవేవీ ఉండవు.

పిల్లలు అంటారు - ఈ రోజు సెమినార్ చేస్తాము, చార్టు ఎలా వ్రాయాలి, బాబాను ఎలా స్మృతి చేయాలి అన్న విషయంపై సెమినార్ చేస్తాము. ఇప్పుడు బాబా అయితే - కూర్చొని వ్రాయండి, కాగితాలు పాడు చేయండి అన్న కష్టమేమీ ఇవ్వరు, దాని అవసరమే లేదు. తండ్రి కేవలం - బుద్ధిలో తండ్రిని స్మృతి చేయండి అని మాత్రమే చెప్తున్నారు. అజ్ఞానకాలంలో తండ్రిని స్మృతి చేయడానికి చార్టు ఏమైనా తయారుచేసుకుంటారా? ఇందులో వ్రాయవలసిన అవసరమేమీ లేదు. బాబా, మేము మిమ్మల్ని మర్చిపోతున్నాము అని తండ్రితో అంటారు. ఇది ఎవరైనా వింటే ఏమంటారు? మేము జీవిస్తూనే తండ్రికి చెందినవారిగా అయ్యాము అని అంటారు కూడా. ఎందుకయ్యారు? తండ్రి నుండి విశ్వరాజ్యాధికార వారసత్వాన్ని తీసుకునేందుకు అయ్యారు. మరి ఇటువంటి తండ్రిని మీరు ఎందుకు మర్చిపోతారు? ఏ తండ్రి నుండైతే ఇంతటి భారీ వారసత్వం లభిస్తుందో, వారిని మీరు స్మృతి చేయలేరా? ఇన్ని సార్లు మీరు వారసత్వాన్ని తీసుకున్నారు, అయినా కానీ మర్చిపోతారు. తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోవాలంటే మరి స్మృతి కూడా చేయాలి. అలాగే దైవీ గుణాలను కూడా ధారణ చేయాలి. ఇందులో వ్రాయడానికి ఏముంది? ఈ విషయంలో ప్రతి ఒక్కరూ తమ హృదయాన్ని తాము ప్రశ్నించుకోవాలి. నారదుని ఉదాహరణ కూడా ఉంది. అతను చాలా గొప్ప భక్తుడని వారు కూడా అంటారు. మనము జన్మజన్మాంతరాల పాత భక్తులమని మీకు కూడా తెలుసు. మనం ఆ మధురమైన తండ్రిని స్మృతి చేస్తూ ఎంతగా సంతోషిస్తాము. ఎవరు ఎంతగా స్మృతి చేస్తారో, అంతగా వారే లక్ష్మీ-నారాయణులను వరించేందుకు యోగ్యులుగా అవుతారు. ఎవరైనా పేదవాని బిడ్డ పెళ్ళి షావుకారుకు దత్తత అయితే తాను ఎంతగా సంతోషిస్తాడు, తన

తండ్రిని మరియు ఆస్తినే తలచుకుంటాడు. ఇక్కడైతే - అనంతమైన తండ్రికి సంతానంగా అయి రాజ్యాన్ని తీసుకునే తెలివి కూడా లేనివారు ఎందరో ఉన్నారు. ఇది ఆశ్చర్యకరమైన విషయము. ఏ తండ్రి అయితే స్వర్గానికి యజమానులుగా తయారుచేస్తారో, వారిని స్మృతి చేయలేరు. తండ్రి పిల్లలను దత్తత తీసుకుంటారు. ఇటువంటి తండ్రిని స్మృతి చేయకుండా ఉండడమంటే, అది ఆశ్చర్యకరమైన విషయమే. ఘడియ, ఘడియ తండ్రి మరియు వారసత్వం గుర్తుకురావాలి.

తండ్రి అంటారు - మధురాతి మధురమైన, చాలాకాలం దూరమై తర్వాత కలిసిన పిల్లలూ - మీరు నన్ను దత్తత తీసుకునేందుకే పిలిచారు. తండ్రిని పిలవడం జరుగుతుంది కదా. తండ్రే స్వర్గ స్థాపనను చేస్తారు, స్వర్గ వారసత్వాన్ని ఇస్తారు. బాబా, మీరు వచ్చి పతితులైన మమ్మల్ని దత్తత తీసుకోండి అని మీరు పిలుస్తారు కూడా. మేము పతితులుగా, నిరుపేదలుగా, ఛీ-ఛీగా, పైసకు కొరగానివారిగా ఉన్నాము అని మీరు స్వయం అంటారు. అనంతమైన తండ్రిని మీరు భక్తి మార్గములో పిలుస్తూ ఉంటారు. ఇప్పుడు తండ్రి అంటున్నారు, భక్తి మార్గములో కూడా మీకు ఇంతటి దుఃఖము లేదు. ఇప్పుడు మనుష్యులకు ఎంతటి దుఃఖము ఉంది. తండ్రి వచ్చారంటే తప్పకుండా వినాశన సమయం కూడా వస్తుంది. ఈ యుద్ధం తర్వాత మళ్ళీ ఎన్నో జన్మలు, ఎన్నో సంవత్సరాలు వరకూ యుద్ధము అన్న మాటే ఉండదని మీకు తెలుసు. ఎప్పుడూ యుద్ధమనేదే జరుగదు. అలాగే దుఃఖము, రోగము మొదలైనవాటి పేరు కూడా ఉండదు. ఇప్పుడు ఎన్ని లెక్కలేనన్ని రోగాలు ఉన్నాయి. తండ్రి అంటారు, మధురమైన పిల్లలూ, నేను మిమ్మల్ని అన్ని దుఃఖాల నుండి విడిపిస్తాను. ఓ భగవంతుడా, మీరు వచ్చి దుఃఖాన్ని హరించండి, సుఖ-శాంతులను ఇవ్వండి అనే మీరు స్మృతి చేస్తారు. ఈ రెండు విషయాలను ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఇక్కడ ఉన్నది అశాంతి. శాంతి కొరకు ఎవరైతే సలహాలు ఇస్తారో వారికి ప్రైజ్ లభిస్తూ ఉంటుంది. పాపం వారికి అసలు శాంతి అని దేనిని అంటారో కూడా తెలియదు. శాంతి అయితే మధురమైన తండ్రి నుండి తప్ప ఇంకెవ్వరి నుండీ లభించదు. మీరు అర్థం చేయించేందుకు ఎంతగా కష్టపడుతూ ఉంటారు. అయినా కానీ ఏమీ అర్థం చేసుకోరు. మీరు గవర్నమెంటుకు కూడా వ్రాయవచ్చు - మీరు ధనాన్ని అనవసరంగా ఎందుకు పాడు చేస్తున్నారు. శాంతిసాగరుడైతే ఒక్క తండ్రే, వారే విశ్వంలో శాంతిని స్థాపన చేస్తారు. గవర్నమెంటు హెడ్స్ కు మంచి-మంచి కాగితాలపై రాయల్టీతో ఉత్తరాలు వ్రాయాలి. మంచి కాగితాన్ని చూసి, బహుశా ఇది ఎవరైనా పెద్ద వ్యక్తుల ఉత్తరమేమోనని భావిస్తారు. మీరు వారికి ఇలా చెప్పండి - మీరు విశ్వంలో శాంతి అని ఏదైతే అంటున్నారో, అది ఇప్పుడు మళ్ళీ ఆ విధంగా లభించేందుకు మరి ఇంతకుముందు ఎప్పుడైనా లభించిందా? తప్పకుండా ఎప్పుడో లభించి ఉంటుంది. అది మీకు తెలుసు. మీరు తిథి, తారీఖు అన్నీ వ్రాయగలరు. తండ్రే వచ్చి విశ్వంలో సుఖ-శాంతులను స్థాపించారు. అది సత్యయుగ సమయము. ఈ లక్ష్మీ-నారాయణులు వంశావళికి గుర్తు. బ్రహ్మా మరియు బ్రాహ్మణులైన మీ పాత్రను గురించి ఎవ్వరికీ తెలియదు. ముఖ్యమైన పాత్ర అయితే బ్రహ్మాదే కదా. వారే రథముగా అవుతారు. ఆ రథము ద్వారానే తండ్రి ఇంతటి కార్యాన్ని చేస్తారు. వారి పేరే ‘పదమాపదమ భాగ్యశాలి రథము’. ఎవరికైనా ఎలా అర్థం చేయించాలి అని ఆలోచించండి. మనుష్యులకు ఎంతటి నషా ఉంది. ఇప్పుడు మీరు తండ్రి పరిచయాన్నే ఇవ్వాలి. జ్ఞానము అనేది కేవలం జ్ఞానసాగరుడైన తండ్రి వద్ద మాత్రమే ఉంది. వారు ఎప్పుడైతే వస్తారో, అప్పుడే వచ్చి ఇస్తారు. అప్పటివరకూ జ్ఞానాన్ని ఎవ్వరూ ఇవ్వలేరు. భక్తులందరూ అయితే భక్తి చేస్తూనే ఉంటారు. జ్ఞానాన్ని ఒక్క తండ్రే ఇస్తారు. జ్ఞానానికి సంబంధించి ఒక పర్మనెంటు పుస్తకమంటూ ఏదీ తయారవ్వదు. జ్ఞానాన్ని చెవుల ద్వారానే వినవలసి ఉంటుంది. ఈ పుస్తకాలు మొదలైనవేవైతే మీరు పెట్టుకుంటారో, ఇవన్నీ టెంపరరీ. ఇవన్నీ కూడా అంతమైపోతాయి. మీరు నోట్స్ వ్రాసుకుంటారు, అది కూడా అంతమైపోనున్నది, ఇది కేవలం మీ పురుషార్థం కొరకే ఉంటుంది. తండ్రి అంటారు, టాపిక్స్ లిస్టును తయారుచేసినట్లయితే అంతా గుర్తుకొస్తుంది. కానీ ఈ పుస్తకాలు మొదలైనవేవీ ఉండవని కూడా మీకు తెలుసు. మీ బుద్ధిలో కేవలం స్మృతియే కొనసాగుతూ ఉంటుంది. ఆత్మ పూర్తిగా తండ్రి వలె నిండుగా అయిపోతుంది. ఇకపోతే పాత వస్తువులనేవైతే ఈ కనుల ద్వారా చూస్తారో, అవన్నీ కూడా అంతమైపోతాయి. చివరిలో ఏమీ ఉండవు.

తండ్రి అవినాశీ సర్జన్. ఆత్మ కూడా అవినాశీ. ఆత్మ ఒక శరీరాన్ని వదిలి ఇంకొకటి తీసుకుంటుంది. రోజురోజుకు ఏ శరీరాలైతే లభిస్తాయో, అవనీ అశుద్ధమైనవిగానే లభిస్తాయి. మనం శ్రేష్ఠాచారులుగా అవుతున్నామని ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు. తండ్రే అలా తయారుచేస్తారు. సాధు-సన్యాసులు మొదలైనవారెవరైనా అలా తయారుచేస్తారా. తండ్రి మిమ్మల్ని శ్రేష్ఠాచారులుగా తయారుచేస్తారు. బాబా అంటారు - మధురమైన పిల్లలూ, నేను మిమ్మల్ని నా నయనాలపై కూర్చోబెట్టుకుని తీసుకువెళ్తాను. ఆత్మ కూడా ఇక్కడ నయనాలకు పైన కూర్చుంటుంది. తండ్రి అంటారు - హే ఆత్మల్లారా, మిమ్మల్నందరినీ అతీతంగా చేసి తీసుకువెళ్తాను. ఇంకా కొద్ది సమయమే ఉంది. ఇప్పుడు కష్టపడండి.

మీ హృదయాన్ని ప్రశ్నించుకోండి - నేను మధురమైన తండ్రిని ఎంతగా స్మృతి చేస్తున్నాను. హీర్-రాంజాలకు మధ్యన వికారీ ప్రేమ లేదు, శారీరక ప్రేమ ఉండేది, గుర్తు చేసుకోగానే ఎదురుగా వచ్చేసేవారు, ఇరువురూ పరస్పరం కలుసుకునేవారు. తండ్రి అంటారు, మీరు కూడా ఆ విధంగా తయారవ్వండి. వారు ఒక్క జన్మకు ప్రేయసీ-ప్రియులు, మీరు జన్మజన్మాంతరాల ప్రేయసీ-ప్రియులు. ఈ విషయాలు ఈ సమయంలోనే ఉంటాయి, ప్రేయసీ-ప్రియులు అన్న పదం కూడా స్వర్గంలో ఉండదు. వారు కూడా పవిత్రంగా ఉంటారు. మనస్సులోనే ఆలోచనలు వస్తాయి, ఎదురుగా చూడగానే సంతోషిస్తారు, కానీ అలా పిల్లలైన మీరు చూసేందుకు స్థూల వస్తువేమీ లేదు. ఈ సమయంలో మీరు కేవలం స్వయాన్ని ఆత్మగా భావించండి మరియు ప్రియుడైన తండ్రిని స్మృతి చేయండి. ఆత్మగా భావిస్తూ తండ్రిని ఎంతో సంతోషంగా స్మృతి చేయాలి. తండ్రి అర్థం చేయిస్తూ ఉంటారు, భక్తి మార్గంలో మీరు ఈ విధంగా ప్రేయసులుగా ఉండేవారు, ఆ ప్రియునిపై బలిహారమయ్యేవారు. ఓ ప్రియతమా, మీరు వచ్చినట్లయితే మేము మీపై బలిహారమవుతాము అని అంటారు. ఇప్పుడు ప్రియుడు అందరినీ తెల్లగా తయారుచేయడానికి వచ్చారు. ఎవరు ఏ విధంగా ఉంటే, వారు అలా తయారుచేయడానికి ప్రయత్నిస్తారు. మీరు తెల్లగా అయితే శరీరం కూడా తెల్లగా అవుతుంది. ఆత్మలోనే మలినాలు కలుస్తాయి. ఇప్పుడు మీరు నన్ను స్మృతి చేసినట్లయితే మలినాలు తొలగిపోతాయి. పిల్లలైన మీరు ఇక్కడకు వస్తారు. ఇక్కడ ఏకాంతము చాలా బాగుంటుంది. క్రిస్టియన్ ఫాదర్లు కూడా వాకింగ్ చేస్తారు, పూర్తిగా సైలెన్స్ లో ఉంటారు. చేతిలో మాల ఉంటుంది. వారు ఎవరినీ చూడరు కూడా, మెల్లమెల్లగా నడుస్తూ వెళ్తారు. వారు క్రైస్టును తలచుకుంటూ ఉంటారు. తండ్రి గురించైతే వారికి తెలియనే తెలియదు. నా గురించి - నామ-రూపాలకు అతీతుడు అని అంటారు. నిజానికి వారు ఒక బిందువు కావున వారిని ఎలా చూడగలరు? బిందువును ఎలా స్మృతి చేయాలి అన్నది ఎవరికీ తెలియదు. మీకు ఇప్పుడు తెలిసింది కావున మీరు ఇక్కడకు వస్తారు. మధుబన్ కు గాయనము ఉంది. మీరు వచ్చే ఈ స్థానమే సత్యాతి-సత్యామైన మధుబన్. ఎంత వీలైతే అంత మీరు ఏకాంతములో స్మృతిలో ఉండండి, ఎవ్వరినీ చూడకండి. పైన మేడలైతే ఉన్నాయి. బాబా స్మృతిలో ఉదయం మేడ మీదకు వెళ్ళిపోండి, ఎంతో ఆనందం కలుగుతుంది. రాత్రి ఒకటి, రెండు గంటలకు మేల్కొనేందుకు ప్రయత్నించండి. నిద్రను జయించే మీరు ఎంతో ప్రసిద్ధమైనవారు. రాత్రి త్వరగా నిద్రపోండి, మళ్ళీ ఒకటి, రెండు గంటలకు లేచి మేడపై ఏకాంతములో స్మృతియాత్రను చేస్తూ ఉండండి. ఇలా ఎంతో జమ చేసుకోవాలి. తండ్రిని స్మృతి చేస్తూ తండ్రిని మహిమ చేయడంలో నిమగ్నమైపోండి. పరస్పరం కూడా ఇదే సలహాను ఇచ్చుకుంటూ ఉండండి. బాబా ఎంత మధురమైనవారు. వారిని స్మృతి చేయడం ద్వారానే పాపాలు అంతమవుతాయి. ఇక్కడ ఎంతో జమ చేసుకోగలరు. ఈ అవకాశం కూడా ఇక్కడ బాగా లభిస్తుంది. ఇంట్లో మీరు అది చేయలేరు, అసలు ఖాళీ ఎక్కడ ఉంటుంది? ప్రపంచంలోని వైబ్రేషన్లు, వాతావరణం చాలా అశుద్ధంగా ఉంటాయి. అక్కడ అంత స్మృతియాత్ర ఉండదు. ఇప్పుడు ఇందులో వ్రాయవలసిన విషయం కూడా ఏముంది? ప్రేయసీ-ప్రియులు ఇలా వ్రాసుకుంటారా? లోలోపల చూసుకోండి - నేను ఎవరికీ దుఃఖాన్ని అయితే ఇవ్వలేదు కదా, ఎంతమందికి తండ్రి స్మృతిని కలిగించాను? ఇక్కడకు మనం జమ చేసుకునేందుకు వస్తాము కావున ఇక్కడ ప్రయత్నించండి - పైన మేడ మీదకు వెళ్ళి ఏకాంతంలో కూర్చోండి, ఖజానాను జమ చేసుకోండి. ఇది ఉన్నదే జమ చేసుకునే సమయము. 7 రోజులు, 5 రోజులు ఇక్కడకు వస్తారు. మురళిని విని ఏకాంతంలోకి వెళ్ళి కూర్చోండి. ఇక్కడ మీరు మీ ఇంట్లో కూర్చుని ఉన్నారు. తండ్రిని స్మృతి చేసినట్లయితే మీకు ఎంతోకొంత జమ అవుతుంది. ఎంతోమంది మాతలు బంధనాలలో ఉన్నారు. వారు - శివబాబా, బంధనాల నుండి విడిపించండి అని స్మృతి చేస్తారు. వికారాల కోసం వారిని ఎంతగా కొడుతూ ఉంటారు. ద్రౌపది వస్త్రాలను హరించినట్లుగా ఒక ఆటను చూపిస్తారు కదా. మీరందరూ ద్రౌపదులు కదా, కావున తండ్రిని స్మృతి చేస్తూ ఉండాలి. బాబా యుక్తులైతే ఎన్నో తెలియజేస్తూ ఉంటారు. ఇందులో స్నానము మొదలైనవాటి విషయం కూడా ఉండదు, కానీ లెట్రిన్ కు వెళ్ళినట్లయితే స్నానం చేయడం తప్పనిసరి. మనుష్యులైతే స్నానం చేసే సమయంలో కూడా ఎవరైనా దేవతను లేక భగవంతుడిని తలచుకుంటారు. ముఖ్యమైన విషయము స్మృతికి సంబంధించినదే. జ్ఞానమైతే ఎంతగానో లభించింది. 84 జన్మల చక్రము యొక్క జ్ఞానము ఉంది. మిమ్మల్ని మీరు లోలోపల చూసుకోండి, మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి - ఇంతటి మధురమైన బాబా, ఎవరైతే మనల్ని స్వర్గాధిపతులుగా తయారుచేస్తారో వారిని రోజంతటిలో ఎంతగా స్మృతి చేసాను? మనస్సు ఎటూ పరిగెత్తడం లేదు కదా? ఎక్కడికి పరిగెత్తుతుంది, ప్రపంచమైతే ఉండదు. ఇవన్నీ అంతమైపోనున్నాయి. మనము మరియు బాబాయే మిగులనున్నాము. ఈ విధంగా లోలోపల మాట్లాడుకుంటూ ఉన్నట్లయితే ఎంతో ఆనందం కలుగుతుంది. ఇక్కడకు ఎవరొచ్చినా వారంతా చాలా పాత భక్తులు. ఎవరైతే రారో వారు ఈ మధ్య కాలములోని భక్తులని భావించండి. వారు ఆలస్యంగా వస్తారు. మొదటి నుండీ భక్తి చేసేవారు తప్పకుండా తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకునేందుకు వస్తారు. ఇది గుప్తమైన కృషి. ఎవరైతే ధారణ చేయరో వారు ఏమీ కృషి చేయలేరు. ఇక్కడకు మీరు రిఫ్రెష్ అయ్యేందుకే వస్తారు. మీకు మీరుగా కృషి చేయండి. అక్కడ 12 నెలల్లో కూడా జమ చేసుకోలేనంత సంపదను

మీరు ఇక్కడ 7 రోజుల్లో జమ చేసుకోగలరు. ఇక్కడ 7 రోజుల్లో మొత్తం లోటు అంతటినీ భర్తీ చేసుకోగలుగుతారు. బాబా సలహా ఇస్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏకాంతములో కూర్చొని తండ్రిని స్మృతి చేస్తూ సంపాదనను జమ చేసుకోవాలి. స్వయాన్ని లోలోపల చెక్ చేసుకోవాలి - స్మృతి చేసే సమయంలో మనస్సు అటూ ఇటూ పరిగెత్తడం లేదు కదా? మేము మధురమైన తండ్రిని ఎంత సమయం స్మృతి చేస్తున్నాము?

2. సదా ఇదే సంతోషములో ఉండాలి - మమ్మల్ని బాబా రావణుడి పంజరం నుండి విముక్తులుగా చేసారు, ఇప్పుడు మేము ఎటువంటి ప్రపంచంలోకి వెళ్తున్నామంటే, అక్కడ వేడి ఉండదు, చలి ఉండదు, అక్కడ ఎల్లప్పుడూ వసంత ఋతువే ఉంటుంది.

వరదానము:- నాది అన్నదానిని నీదిలోకి పరివర్తన చేసి చింతలేని చక్రవర్తిగా అయి సంతోషపు ఖజానాతో నిండుగా కండి

ఏ పిల్లలైతే అంతటినీ నీదిగా చేసారో, వారే నిశ్చింతులుగా ఉంటారు. నాదంటూ ఏమీ లేదు, అంతా నీదే... ఎప్పుడైతే ఇటువంటి పరివర్తన చేస్తారో అప్పుడు చింతలేని వారిగా అయిపోతారు. జీవితంలో ప్రతి ఒక్కరూ చింత లేకుండా ఉండాలని కోరుకుంటారు. ఎక్కడైతే చింత ఉండదో అక్కడ సదా సంతోషము ఉంటుంది. కావున నీది అని అనటం ద్వారా, చింతలేనివారిగా అవ్వటం ద్వారా సంతోషపు ఖజానాతో నిండుగా అవుతారు. నిశ్చింత చక్రవర్తులైన మీ వద్ద సత్యయుగములో కూడా ఉండనటువంటి లెక్కలేనంత, తరగని, అవినాశీ ఖజానా ఉంది.

స్లోగన్:- ఖజానాలను సేవలో వినియోగించటము అనగా జమ ఖాతాను పెంచుకోవటము.